01ATP31F_01ATP31F.qxd 31-03-2025 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 01 ఏప్రిల్ 2025 పేజీలు : 04

## ఈద్ నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

**- వేలాదిమంది ముస్లిం సోదరులకు కూల్ డ్రింక్స్ ఏర్పాటు**





రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపి

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని అనంతపురం అశోక్‌నగర్, డ్రైవర్స్ కాలనీలోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ఈద్ నమాజ్ ప్రార్థనల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. భక్తి, శ్రద్ధ, ఉపవాస దీక్షలతో రంజాన్ మాసాన్ని పూర్తి చేసుకున్న ముస్లిం సోదర సోదరీమ ణులంతా అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

పవిత్ర రంజాన్ పండుగ మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి, కొత్త ఉత్సా హాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర, సోదరీమ ణులం దరికీ ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఎంపీ మాట్లాడుతూ.. రంజాన్ పండుగను అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలని, నమాజులు చేసి పిల్లల ను మంచి ప్రయోజ కులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, రంజాన్ మాసంలో పేదలకు దానధర్మాలు చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని పేర్కొన్నారు. ఈద్ ప్రార్థనలో పాల్గొన్న వేలాదిమంది ముస్లిం సోదరుల కోసం ఎంపీ అంబికా లక్ష్మినారా యణ ప్రత్యేకంగా కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేయించారు. వీటిని శివప్రసాద్, ఐఎంఎం భాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు అనేకమంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి సన్మానించిన టిడిపి నాయకులు కార్యకర్తలు

**- సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రభాకర్ చౌదరి**



మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిను సోమవారం అనంతపురం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిను ఉగాది పండుగ సందర్భంగా అవార్డు అందించి, సన్మానం చేసి సత్కరించారు. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాక్షన్, అవినీతి నిర్మూలనే ధ్యేయంగా అవే సంస్థ స్థాపించి కరప్షన్ లేకుండా ఎంతోమందికి బహుమతులు అందించిన ఘనత ప్రభాకర్ చౌదరికి దక్కింది. శ్రమదానం ద్వారా 100 ఎకరాలు శిల్పారామం నిర్మాణం చేసి పచ్చదనాన్ని మొక్కల్ని పెంచిన చరిత్ర ఎల్ఈడి లైట్లు, రోడ్లు లేని రోజుల్లో వేసి చూపించిన వ్యక్తి ప్రభాకర్ చౌదరి అని, అందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ప్రభాకర్ చౌదరిని గుర్తించి ఆయన్ని ఘనంగా సత్కరించి సన్మానం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం అనంతపురంలో ఘనంగా సన్మానం చేసిన తెలుగుదేశం సైనికులు తెలుగు మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ సాకేగంపన్న, రాష్ట్ర కార్యదర్శి దేవల మురళి, నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్, తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయ శ్రీ, రామంజి, సురేంద్ర, రామసుబ్బయ్య, రవి నాయుడు, సంజీవులు, విజయ్‌బాబు, సున్నంశీన, రంగా రాములమ్మ, సుజాత, నెట్ కాన్ చంద్ర, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ చౌదరి, శేఖర్ నాయుడు, కుల్లయప్ప, మురళి, వసుంధర, పలువురు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అవినీతి...అపఖ్యాతి..!

**- రెవెన్యూలో అవినీతి ప్రతాపం..!**

**- రౌడీషీటర్ల చేతిలో పళ్లెం..అవినీతికి లేదు కళ్లెం..!**

**- మరోశాఖలోని అవినీతి జలగతో అంటకాగుతున్న అధికారి..!**

**తాడిపత్రి, మార్చి 31, ప్రభాతవార్త**

నిబంధనల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పరిష్కారానికి నోచుకోవడం లేదు. తమ భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయాల్లో సరైన ఆధారాలు, దస్త్రాలు లేక ఆన్‌లైన్ అడంగల్ పహాణీలు రాక రైతులు అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న భూమి, ఇరవై, ముప్పై ఏళ్ల కిందట కొనుగోలు చేసిన భూముల వివరాలు ఆన్‌లైన్ పహాణీల్లో నమోదు చేయకపోవడంతో రికార్డుల ప్రకారం ఆయా భూములపై రైతులకు పూర్తి హక్కు లేకుండా పోయింది. ఇలాంటి అవస్థలు పడుతున్న అన్నదాతల పరిస్థితిని చూసి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాల్సిన ఓ రెవెన్యూ అధికారి అన్నదాతల అవసరాన్ని ఆసరాగా మార్చుకొని అవినీతి ప్రతాపం చూపుతున్నాడు. గతంలో అనుభవించిన ఓ స్థాయి నుంచి హోదా పెరిగినా అతని తీరు మారకపోవడం గమనార్హం. తాడిపత్రి నియోజకవర్గంలో తాడిపత్రి పట్టణం తర్వాత ఎక్కువ విలువైన భూములున్న ఓ మండలానికి అత్యున్నత అధికారి హోదాలో ఉన్న ఆయన ఏ పని పట్టుకున్నా పదివేలకు తక్కువ కాకుండా చేయి తడపాల్సిందేనంటూ బేరసారాలు చేస్తుండటం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రైతుల సమస్యలను పసిగట్టి ఆ అధికారి చెంతకు తెచ్చే ఓ రౌడీషీటరు తన చేయి తడుపుకుంటూ ఆ అధికారి జేబుకూడా నింపుతుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ఆమ్యామ్యాలతో రైతు సమస్యల పరిష్కారంలో అధికారికి, రైతులకు దళారిగా వ్యవహరిస్తూ ఆ రౌడీషీటరు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తన సమస్యలను కూడా చక్కబెట్టుకోవడం విశేషం. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగలేక తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి డబ్బులు ఇచ్చుకోలేని ఆ మండలంలోని నిరుపేద రైతుల అవస్థలు వర్ణనాతీతం. అంతో ఇంతో నిజాయితీగా పని చేసే కింది స్థాయి సిబ్బంది కూడా ఆ అధికారి తీరుతో అక్రమాలకు తెరతీయడం గమనార్హం.




**:: ఆ రెవెన్యూ అధికారి అక్రమాలకు ఆనవాళ్లు ఇవే..!**

!! ఆ అధికారి పరిధిలో ఇటీవల వివాదస్పదంగా మారిన భూమి వివరాలను సరిచేయడానికి, జాయింట్ ఎల్‌పీఎం నుంచి సదరు భూమిని తొలగించడానికి ఆ రైతుల నుంచి టోకను అడ్వాన్సుగా ఆ అధికారి రూ. 5 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పని పూర్తయిన తర్వాత మరింత సొమ్ము ముట్ట చెప్పాలంటూ ఆ రైతులతో ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. జాతీయ రహదారి పక్కనే ఉండటం, సదరు భూమి రూ.15 కోట్లకు పైగా విలువైనది కావడంతో ఆ రెవెన్యూ అధికారి అడిగిన మొత్తానికి సదరు రైతులు అంగీకరించినట్లు తెలిసింది. టోకను మొత్తం ముట్టచెప్పినా ఆ అధికారి ఇంకా పనిపూర్తి చేయలేదని ఆ రైతులు ఇతరుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భూమి విషయంలో పెద్ద వాళ్ల ప్రమేయం ఉన్నందున స్థానిక ప్రజాప్రతినిధితో ఒకసారి తనకు ఫోన్ చేయించమని సదరు రైతులకు చెప్పడాన్ని బట్టి చూస్తే ఆ ప్రజా ప్రతినిధి చెబితేనే నేను చేశాను అని చెప్పి రాజకీయ ఒత్తిళ్ల నుంచి తప్పించుకునేందుకు ఆ అధికారి మార్గం వెతుక్కుంటున్నట్లు చర్చసాగుతోంది. ఇంతలో మరో రౌడీషీటరు ఇటీవల తన మందీమార్బలంతో ఈ బాధిత రైతులను వెంటపెట్టుకొని సదరు రెవెన్యూ అధికారిని కలిసి వారి పని చేసి పెట్టాల్సిందేనని ఒత్తిడి చేసినట్లు, దాంతో ఒకడుగు ముందుకు పడినట్లు రెవెన్యూ సిబ్బంది చర్చించుకోవడం గమనార్హం. తమ వివరాలన్నీ కరెక్టుగా ఉన్నాయని ఘంటాపథంగా చెబుతున్న సదరు రైతులు ఆ రెవెన్యూ అధికారికి అంత పెద్ద మొత్తం ఎందుకు ముట్టచెప్పినట్లు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

!! ఆ అధికారి పరిధిలో జాతీయ రహదారి పక్కన పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడానికి 0.91 ఎకరాలకు భూ యజమాని నుంచి రౌడీషీటర్ మధ్యవర్తిత్వంతో ఆ అధికారి రూ. 1.20 లక్షలు డిమాండ్ చేయడం, చివరికి రూ. 60 వేలు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తన ఉన్నతాధికారి కార్యాలయంలో రూ. 10 వేలు తీసుకుంటే ఇతను ఆరు రెట్లు ఎక్కువ తీసుకోవడంపట్ల సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఆ అవినీతి అధికారికి సొమ్ము ముట్టిన విషయం తెలుసుకున్న ఆర్ఐ తనకు కూడా అంతో ఇంతో ఇవ్వాలని అడగడం, ఈ విషయాన్ని భూ యజమాని ఆ అధికారికి చెప్పడంతో దస్త్రాల్లో ఆర్ఐ వెంటనే సంతకం చేసి ఇవ్వడం చకచకా జరిగిపోయాయి.

!! పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన గ్రామ పరిధిలోని 813 ఖాతాలో ఉన్న ఎల్‌పీఎం 61లోని భూమి వివరాలు డాక్యుమెంట్‌లో ఒక విధంగా, రెవెన్యూ రికార్డులో మరో విధంగా ఉండటాన్ని సరిచేయడానికి దళారిగా వ్యవహరిస్తున్న ఓ రౌడీషీటరు మధ్యవర్తిత్వంతోనే ఆ అధికారి రూ. 30 వేలు వసూలు చేసుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్‌ను అతిక్రమించి రెవెన్యూ రికార్డుల్లో ఏవైనా మార్పులు,చేర్పులు చేస్తే మా అధికారి చాలా ఆగ్రహం వ్యక్తం చేస్తారు అని చిన్న చిన్న రైతులను ముప్పతిప్పలు పెడుతున్న కింది స్థాయి సిబ్బంది ఆ అధికారి చేస్తున్న ఇలాంటి సవరణలతో జేబులు నింపుకోవడాన్ని ఏమంటారో అని పలువురు బాధిత రైతులు వాపోతున్నారు. మొన్నటి వరకు నిక్కచ్చిగా ఉన్న ఓ యువ వీఆర్వో కూడా ఈ సంఘటనలో ఆ అధికారిని ఆదర్శంగా తీసుకొని వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

!! ఇదే గ్రామానికి చెందిన మరో రైతు తన కొడుకుకు ఉన్న పలుకుబడితో అమరావతిలోని సీఎస్ పేషీ నుంచి తమ భూ సమస్య పరిష్కరించమని ఆ అధికారికి ఫోన్ చేయించాడు. అనంతరం ప్రత్యక్షంగా సదరు రైతు ఆ అధికారిని కలవడానికి వెళ్లగా మీరు సరైన రికార్డులు ఇవ్వకపోతే సీఎం చెప్పినా ఏమీ చేయలేమని, అయినా మా సిబ్బందికి అంతో ఇంతో కందెన వేస్తే కదా మీ పనులు సకాలంలో పూర్తయ్యేది అని నర్మగర్భంగా డబ్బులిస్తేనే పనిజరిగేదన్నట్లు ఆ అధికారి చెప్పడంతో సదరు రైతు ఇదేమి చోద్యమంటూ నిరాశగా వెనుదిరగడం గమనార్హం. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారి పేషీ నుంచి చెప్పించినా ఆమ్యామ్యాలు లేనిదే పని జరగదన్నట్లు ఆ అధికారి వ్యాఖ్యానించడం పట్ల సిబ్బందే ఆశ్చర్యపోతున్నారు.

!! ఓ అధికార పార్టీ నాయకుడు తన గ్రామానికి చెందిన రైతు సమస్యను పరిష్కరించాలని ఆ అధికారి వద్దకు ఆ రైతును పిలుచుకొని పోయినట్లు, సదరు పరిష్కారానికి పెద్ద మొత్తంలో ఆ అధికారి డబ్బులు అడగగా ఆ నాయకుడు తాను అధికార పార్టీకి చెందినవాడినని అంత మొత్తం ఆ రైతు ఇవ్వలేడని చెప్పినట్లు తెలుస్తోంది. పార్టీలు, నాయకులతో సంబంధం లేదని, తనకు ఇవ్వాల్సింది ఇస్తేనే చేయాల్సింది చేస్తానని తెగేసి చెప్పడంతో ఆ నాయకుడు చేసేది లేక ఆయన అడిగిన మొత్తాన్ని ఆ రైతుతో ఇప్పించి ఆ అధికారితో పని పూర్తి చేయించినట్లు తెలుస్తోంది. ఇదే మండలంలోని మరో రైతు పని పూర్తి చేసిన తర్వాత తమ కార్యాలయంలో కొత్తగా నిర్మించిన రేకుల షెడ్డు ఖర్చులకని రూ. 4 వేలు కూడా వదలకుండా వసూలు చేసినట్లు సిబ్బంది చర్చించుకోవడం విశేషం. ఓ మాజీ ప్రజాప్రతినిధి తమ గ్రామంలోని తన బంధువుల అనుభవంలో ఉన్న 30 సెంట్ల స్థలాన్ని వారి పేరున ఆన్‌లైన్ చేయమని అడిగితే ఎవరు చెప్పినా రూ. 40 వేలు ఇస్తేనే అని ముక్కుపిండి వసూలు చేసిన ఆ అధికారి తీరు చర్చనీయాంశంగా మారింది. ఆ అధికారి తన పరిధిలోని ఇద్దరు, ముగ్గురు రౌడీషీటర్లకిస్తున్న విలువ కూడా తమకు ఇవ్వడం లేదని సామాన్య రైతులు వాపోతున్నారు.

!!తన అవినీతి, అక్రమాలకు సహరిస్తున్న ఓ రెగ్యులర్ వీఆర్వో, మరో సచివాలయ వీఆర్వోను మినహా ఆ అధికారి ఇతర రెవెన్యూ సిబ్బందిని పెద్దగా నమ్మడని, అందులో భాగంగానే రెండుసార్లు బదిలీపై వెళ్లిన ఓ రెగ్యులర్ వీఆర్వోను పట్టుపట్టి తిరిగి రప్పించుకున్నారనే చర్చ సాగుతోంది.

**ఇది ఇలా ఉంటే డబ్బులివ్వలేని రైతుల పరిస్థితి మరోలా ఉంది..!**

!!తనకు వారసత్వంగా వచ్చిన 0.48 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ ఓ నాయీబ్రాహ్మణ యువరైతు నెలల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. ఆమ్యామ్యాలు ఇచ్చుకోలేక, పరిష్కారం దొరకక తీవ్ర నిరాశకు గురవుతున్నాడు.

!!ఎలాంటి ఆధారాలు లేకుండా గతంలో తనకు సంబంధించిన 9 సెంట్ల భూమిని ఓ వీఆర్వో ఇతరుల పేరున ఆన్‌లైన్‌లో నమోదు చేశారని,దాన్ని సరిచేయమని ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. లేనిపోని ఆధారాలు తీసుకొనిరమ్మని, దస్త్రాలు సరిగా లేవని తీవ్రజాప్యం చేస్తున్నారు. ఆమ్యామ్యాల విషయం తెలియని ఆ అమాయక రైతు ఇంకా అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు.చేతులు తడపందే రెవెన్యూలో ఏ పనులు కావడం లేదని, భూముల వివరాలు ఆన్‌లైన్ చేసే సమయంలో పలువురు వీఆర్వోలు నిర్లక్ష్యంగా వ్యవహస్తుండటంతో అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదని పలువురు బాధిత రైతులు వాపోతున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు ఆ మండల రెవెన్యూ అధికారి తీరును ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని మండలంలోని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

### రాజకీయ దుమారాన్ని లేపుతున్న

## వైసిపి కార్యకర్త లింగమయ్య హత్య

**- మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ హౌస్ అరెస్ట్ - ఇది ముమ్మాటికి రాజకీయ హత్య అంటున్న మాజీ ఎంపి గోరంట్ల మాధవ్**

**- ఇది రాజకీయ హత్య కాదంటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత - లింగమయ్య అంత్యక్రియలు పూర్తి**



హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య



దాడి గురైన లింగమయ్య కుమారుడు శ్రీనివాసులు



అనంతపురంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైసిపి కార్యకర్త లింగమయ్య(60) హత్య సంఘటన రాజకీయ దుమారాన్ని లేపుతోంది. టిడిపి నాయకుడు రమేష్ కుమారుడు ఆదర్శ్‌నాయుడు ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు లింగమయ్యను హతమార్చినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. లింగమయ్య భార్య రామాంజినమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదర్శ్‌నాయుడుపై రామగిరి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో వైసిపి కార్యకర్త లింగమయ్య ఆయన కుమారుడు శ్రీనివాసులుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన లింగమయ్యను ధర్మవరం ఆసుపత్రికి తీసుకొచ్చి అక్కడి నుంచి అనంతపురం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. తీవ్రంగా గాయపడిన లింగమయ్య ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత చనిపోయాడు. సోమవారం ఉదయం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి లింగమయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తీసుకొచ్చారు. ఈ నేపత్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. అనంతపురంలో తన నివాసం వద్ద నుంచి మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ లింగమయ్య మృతదేహాన్ని చూసేందుకు అవకాశం కల్పించాలని గట్టిగా ప్రయత్నం చేశారు. అయితే పోలీసులు పలు మార్లు అడ్డుకున్నారు. తాను మాజీ పోలీసు అధికారిని, కేవలం పరామర్శిం చడానికి వెళ్తానని మాజీ ఎంపి అడిగినపట్టికీ పోలీసులు అవకాశం కల్పించలేదు. ఈ నేపథ్యంలో వైసిపి కార్యకర్త లింగమయ్య మృతదేహానికి అనంతపురం పోస్టు మార్టంలో నిర్వహించిన తర్వాత రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఇటీవల రామగిరి మండల ఎంపిపి స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఇందుకు సంబంధించి వైసిపి ఎంపిటిసిలను క్యాంపుకు తీసుకెళ్లే విషయంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు జయచంద్రారెడ్డి కీలక పాత్ర వహించారు. రామగిరి ఎంపిపి ఎన్నికలు గతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ఎన్నికలు కోరం లేకపోవడంతో వాయిదా పడ్డాయి. జయచంద్రారెడ్డి ఊరిలో లేనప్పుడు ఆయన ఇంటిపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీప బంధువైన ధర్మవరం రమేష్, ఆయన కుమారుడు ఆదర్శ్‌నాయుడు ఆధ్వర్యంలో దాడులు చేశారని ఆ సమయంలో వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్య అడ్డు చెప్పి ప్రశాంత వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలని హితవు చెప్పడం వల్లే ఈ దాడికి పాల్పడ్డారని లింగమయ్య హత్య పరిటాల సునీత ప్రోద్బలంతోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హిందూపురం ఎంపి బికె.పార్థసారథి వెల్లడించారు. సోమవారం ఉదయం సవేరా ఆసుపత్రిలో ఉన్న లింగమయ్య మృతదేహాన్ని ఎంపి బికె.పార్థసారథి సందర్శించి లింగమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. లింగమయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని బికె.పార్థసారధి వారికి భరోసా ఇచ్చారు.

### ఇది ముమ్మాటికి రాజకీయ హత్యే..! : మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైసిపి కార్యకర్త లింగమయ్యది ముమ్మాటికి రాజకీయ హత్యేనని, ఈ హత్య వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి నాయకుడు పరిటాల శ్రీరామ్ ప్రోద్బలం ఉందని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ అన్నారు. అనంతపురంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తాను చట్టాలను గౌరవిస్తానని, తాను మాజీ పోలీసు అధికారినని, కనీసం తమ పార్టీ కార్యకర్త హత్యకు గురైతే చూసేందుకు కూడా పోలీసులు పంపక పోవడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రోద్బలంతో రాప్తాడు నియోజకవర్గం లో రామగిరి, ఆత్మకూరు మండలాల్లో వైసిపి కార్యకర్తలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడైనా చరిత్ర చూస్తే దాడికి ప్రతిదాడి కనిపిస్తుందని పరిటాల కుటుంబం దౌర్జన్యాలను ఆపకపోతే రాబోయే రోజుల్లో వైసిపి తరుపున తగిన మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుందని గోరంట్ల మాధవ్ హెచ్చరించారు.



### మాపై నిందవేయడం సరికాదు : ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పాపిరెడ్డిపల్లికి చెందిన లింగమయ్య హత్యతో తమ కుటుంబానికి, తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఇది రాజకీయ హత్యకాదని వెల్లడించారు. ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా పని చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ కనీస విజ్ఞత లేకుండా వ్యవహరిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి ఘటనలో తమ కుటుంబంపై చేస్తున్న ఆరోపణల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరమని, ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం ఎంత బాధపడుతుందో అది మాకు బాగా తెలుసన్నారు. గతంలో నా భర్త, మామ, పరిటాల హరిని కోల్పోయి ఎంత బాధ పడ్డామో మాకు తెలుసన్నారు. గ్రామంలో ఉగాది పండుగ రోజు జరిగిన ఒక సంఘటనతో ఆవేశంలో ఆయన పై జరిగిన దాడిలో బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడన్నారు. ఇక్కడ చనిపోవాలని దాడి చేసిన సంఘటన కాదని, రాజకీయాలకు, పార్టీలు, కులాలకు అసలు సంబంధమే లేదన్నారు. దీనిని అడ్డం పెట్టుకుని పరిటాల కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటి పేరు వదిలేసి కురుబ లింగమయ్య అంటూ ఆ కులాన్ని రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రకాష్‌రెడ్డి ఆత్మకూరులో ఒక వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో హత్యకు గురైతే, దాన్ని కూడా మాపై నెట్టారన్నారు. గత 15ఏళ్లుగా కులాల్ని అడ్డం పెట్టుకుని నువ్వు రాజకీయాలు చేయడం అంతా చూశారన్నారు. రాప్తాడులో సీటు కోసం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గొడవలు పడుతూ.. ప్రతిదీ మాకు ఆపాదిస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం పేరు చెబితేనే పెద్ద సైకో దృష్టిలో పడుతామన్న ధ్యాస తప్ప వారికి వేరే లేదన్నారు. వారి పార్టీలో ఏం చేసుకున్నా ఫర్వాలేదు కానీ.. మా కుటుంబానికి, పార్టీకి ప్రతిదీ అంటగట్టడం సరైంది కాదన్నారు. కక్షసాధింపులు అంటూ ప్రతిసారి విమర్శలు చేస్తున్నారని.. మీరు గత ఐదేళ్లలో చేసిన దాన్ని మనసులో పెట్టుకుని ఇప్పుడు అలా చేసి ఉంటే.. మీరు ఒక్క రోజు కూడా తట్టుకుని ఉండేవారా అని ప్రశ్నించారు. మీ అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని, మా మంత్రి లోకేష్‌ను ఎంతగా పచ్చిబూతులు తిట్టాడని దాని పై మేము కక్ష సాధించాలనుకుంటే ఏమయ్యేవారో చూసుకోవాలన్నారు. కురుబలు, బోయలు మా కుటుంబ సభ్యుల్లాంటి వారని.. కులాలతో రాజకీయాలు చేయాల్సిన ఖర్మ మీలాగా మాకు పట్టలేదని పరిటాల సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లి ఘటనలో తప్పు ఎవరిదైనా సరే.. మా బంధువులని మేము వెనుకేసుకుని రాలేదని, ఇప్పటికే ఒకర్ని అరెస్ట్ చేశారన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రాకుండా శవ, కుల రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆ కుటుంబానికి సాయం చేసేందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని పరిటాల సునీత అన్నారు.



**అగళి, మార్చి 31 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పేదలకు ఉచిత ఇసుక ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చింది. పాత ఇండ్ల మరమ్మత్తులు,మరుగుదొడ్ల నిర్మాణాలకు పేదలకు ఇసుక అవసరం అవుతుందన్న ఉద్దేశ్యంతో ఉచితంగా ఇసుకను ఇచ్చింది. ఉచితం అంటే దానికి కూడా పద్ధతులు ఉన్నాయి. ఆ పద్ధతులన్నింటిని కొందరు స్వార్థపరులు తుంగలోకి తొక్కి ఎక్కడ పడితే అక్కడ ఎంతలోతైతే అంత లోతుకు ఇసుకను పేదలకని చెప్పి ఇతర కర్ణాటక ప్రాంతాలకు అమ్మి సొమ్ముచేసుకున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వం మైన్స్ అండ్ జియాలజీ శాఖ వారు ముందుగా ఇసుక రీచ్‌లను గుర్తించాలని, అగళి మండలంలో రీచ్‌లనే గుర్తించలేదు, అయినా తవ్వకాలను ఆపలేదు, సువర్ణముఖి నది అగళి మండలంలో ఏడు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. రీచ్‌కు రీచ్‌కు మధ్య 3-4 కిలోమీరట్లు వ్యత్యాసం ఉండాలి కానీ, అర కొలోమీటర్, కిలోమీటర్ దూరంలోనే రీచ్‌లను గుర్తించక ఎక్కడ పడితే అక్కడ ఇబ్బడి ముబ్బడిగా లోతుగా ఇసుకను తవ్వారు. గత సంవత్సర కాలం నుంచి సువర్ణముఖి నదిలో ఒక రెండు బోర్ల ఇంచుల బోర్ల నీరు నిరంతరాయంగా వచ్చేవి, ఇసుకను యదేచ్ఛగా తవ్వడం మూలంగా ఆ వచ్చే నీళ్లు ఆగిపోయాయి. దీని అర్థం భూగర్భ జలాలు అడుగంటాయని, గత 30 ఏళ్ల క్రితం ఇదే విధంగా స్వార్థ పరులు ఇసుకను తవ్వి కర్ణాటకకు విక్రయించడం మూలంగా వేలాది కొబ్బరి, వక్కచెట్లు ఎండిపోయాయి. అదే విధంగా వేలాది బోర్లు, బావులు, కుంటలు నిండిపోయాయి, ఇసుకను తవ్వడం మూలంగా ఎంత నష్టపోతామో తెలిసి కూడా కొందరు స్వార్థ పరులు ఇష్టానుసారంగా ఇసుకను తవ్వుతున్నారు. అదే అర కిలోమీటర్ దూరంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో దోసెడు ఇసుకను కూడా వారు తవ్వించరు. ఇసుక ట్రాక్టర్ కనపడితే అక్కడ రౌడీ షీటర్ తెరుస్తారు. ఇక్కడ రోజు ఒక్కొక్కరు మూడు నాలుగు ట్రాక్టర్లు బాడుగకు తెచ్చి రోజు 10ల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తవ్వేస్తున్నా పట్టించుకునే వారే లేరు. ఇంకా ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించింది. అగళి మండలానికి 2500 మంది పేదలు అర్హులని నిర్ణయించింది. 15 లేదా నెల రోజుల్లో ఇళ్లు మంజూరు అవుతాయి. అప్పుడే నదిలో ఇసుకను దాదాపుగా ఖాళీ చేశారు. ఈ ఇసుకంతా ఎక్కడికి వెళ్లినట్లు అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇసుకను తవ్వడం మూలంగా భూగర్భజలాలు అడుగంటుతాయన్న సంకేతాలు వస్తున్నాయి. అయినా కొందరు స్వార్థపరులు ఇసుకను ఎత్తుకెళ్తున్నారు. అవసరమైన వారికి పేదలకు, రోజుకు 3 ట్రాక్టర్ల ప్రకారం ఇసుక ఇండెంట్ ఇవ్వాలి, ఇండెంటు లేదు, రీచ్‌లను గుర్తించ లేదు, ఇసుక మాత్రం ఖాళీ అయింది. ఇసుకను సువర్ణముఖి నదిలో ఉంచితే బోర్లు, బావుల్లో సంవృద్ధిగా నీరు ఉంటుంది. భూ గర్భ జలాలు మెరుగ్గా ఉంటాయి. వక్క, కొబ్బరి తోటలకు డోకా ఉండదు. ఆ దిశగా ఆలోచించేవారు కరువయ్యారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## రంజాన్ వేడుకల్లో వైసీపీ నాయకులు



ప్రార్థనల్లో పాల్గొన్న వేణురెడ్డి

హిందూపురం మార్చి 31 ప్రభాతవార్త

ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా హిందూపురంలో వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి స్థానిక ఆల్ హిలాల్ మైదానంలో జరిగిన ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం మత పెద్దలను కలిసి ఈద్ ముబారక్ చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్ ఆసిఫ్, మాజీ కన్వీనర్ శ్రీరామ్ రెడ్డి, అయూబ్ బేగ్, ఎస్ ఎం ఫారూఖ్, శివశంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శబరీష్ రెడ్డి మొదలవారు పాల్గొన్నారు. అనంతరం వేణు రెడ్డి ముస్లిం ముఖ్య నాయకుల నివాసాలకు వెళ్లి తేనేటి విందులో పాల్గొన్నారు.

## ప్రార్థనలో పాల్గొన్న చైర్మన్, జిల్లా అధ్యక్షులు



శుభాకాంక్షలు చెబుతున్న టీడీపీ నాయకులు

హిందూపురం మార్చి 31 ప్రభాతవార్త

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఆల్ హీలాల్ మైదానంలో జరిగిన ప్రార్థనల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజన ప్ప హాజర య్యారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, తదితరులకు ఈద్ ముబారక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అమర్నాథ్ ఉన్నారు.

## ఘనంగా బైలాంజనేయ స్వామి ఉరుసు



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి,హాజరైన భక్తులు

పరిగి మార్చి 31 ప్రభాతవార్త

పరిగి మండలం మోద గ్రామంలో వెలిసిన బైలాంజనేయ స్వామి ఉరుసు సోమవారం ఘనంగా జరిగింది. ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించు కుని మోద గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉరుసు నిర్వహించడం గత కొన్ని ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ, ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం ఆలయం వద్ద ఉరుసులో శ్రీ సీతారాముల విగ్రహాలను సేవారతంపై గ్రామంలో ఊరేగించారు. ఉరుసుకు వచ్చిన భక్తులకు అన్నదానం, మజ్జిగ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి పూజన్న, కుమార్, శివ, మారుతి రెడ్డి, మోహన్, రవి, లక్ష్మణ్, డెకరేషన్ అంజనప్ప, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి కల్యాణం



స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం మార్చి 31 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరులో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సోమవారం ఉగాది పండుగను పురస్కరించుకుని శ్రీవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది డిసెంబర్ స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన చైర్మన్




చలివేంద్రం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

హిందూపురం టౌన్ మార్చి 31 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రాలను సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ప్రారంభించారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయం, ఇందిరా గాంధీ కూడలి, ఎన్టీఆర్ సర్కిల్, చిన్న మార్కెట్, పాత బిపిఎల్ షోరూం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి

రామగిరి, మార్చి 31 ప్రభాతవార్త

పాపిరెడ్డిపల్లిలో లింగమయ్యపై జరిగిన హత్యకేసులోని నింధితులపై కఠిన చర్యలు తీసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని ఉమ్మడి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, సిఐ శ్రీధర్‌ను కోరారు. అంతేకాకుండా ఈ సంఘటనలో దాడికి పాల్పడిన ఇంకా కొందరి నింధితులను, రమేష్ కూడా గొడవ కు కారణమని ఆయనను కేసులో చేర్చాలని సీఐకు వినతిపత్రం అందజేశారు.



సిఐకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## అభివృద్ధిని చూడండి విమర్శలు మానండి

మడకశిర, మారి 31, ప్రభాతవార్త



మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప తదితరులు తమ పార్టీలో అంతర్గత పోరులో పై చేయి సాధించడానికి, తమ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే శాసనసభ్యులు శ్రీ ఎమ్మెస్ రాజు గారి పై విమర్శలు చేస్తు న్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి జరగలేదు అనడం అవాస్తవం. వైకాపా అధికా రంలో ఉన్నప్పుడు కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేని మీరు నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదు అనడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో ఎమ్మెల్యే గారు 100 కు పైగా గ్రామాల్లో బోర్లు వేయించి వేసవిలో తాగునీటి ఎద్దడి పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నారు. దాదాపు 20 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేయించారు. రూపాయలు 15 కోట్ల వ్యయంతో మడకశిర పట్టణంలో నేషనల్ హైవే రహదారి పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం జరుగు తున్నాయి. ఈ తొమ్మిది నెలల కాలంలో ఇద్దరు కేంద్ర మంత్రుల్ని,20 మంది రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల్ని పలుమార్లు కలిసి నియోజకవర్గ అభివృద్ధి నిధులకై ఎమ్మెల్యే గారు కృషి చేస్తున్నారు. మడకశిర పట్టణంలో మూతబడిన గార్మెంట్ పరిశ్రమను తెరిపించి 2000 మంది గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించడం మీ కంటికి కనపడలేదా? రూపాయలు 1500 కోట్ల తో మడకశిర పారిశ్రామికవాడలో డిఫెన్స్ పరిశ్రమ రావడం అభివృద్ధి కాదా? ఇంతటి భారీ పరిశ్రమ మడకశిరకు రావడం మీరు కలలోనైనా ఊహించారా? 9 నెలల్లో మూడు జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం లాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేస్తే సాక్షి పత్రికలో ఏనాడైనా రాశారా? వార్తలు ఏకపక్షంగా రాయవద్దని, అవస్తవాలు ప్రచురించవద్దని సాక్షి మీడియాను కోరితే అది పత్రికా స్వేచ్ఛపై దాడి అని వైకాపా నాయకులు అభివర్ణిం చడం దారుణం. నియోజకవర్గంలో అతిసార ప్రబలి పేదలు చనిపోతే, రోడ్డు ప్రమాదాలు తదితర మరణాలు సంభవిస్తే ఎమ్మెల్యే గారు పార్టీలకతీతంగా ఆర్థిక సాయం చేయలేదా? పేద విద్యార్థుల చదువులకు, పేదల వైద్యానికి గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఎమ్మెస్ రాజు గారు తన సొంత నిధులు ఖర్చు చేయడాన్ని చూడలేని ,వినలేని స్థితిలో వైకాపా నాయకులు ఉన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ప్రతి పనికి రేటు కట్టి ఉద్యోగాలు, పదవులు, అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగితే, ప్రస్తుత శాసనసభ్యులు నికార్సైన నిజాయితీపరుడని నియోజకవర్గంలో ఏ పిల్లవాణ్ణి అడిగిన చెబుతున్నారు. రైతులకు వందలాది ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూపాయలు 60 కోట్ల ఆర్థిక సాయం లాంటి ప్రజా ప్రయోగ కార్యక్రమాలు మీ హయాంలో ఎన్నడైనా జరిగాయా, వైకాపా నాయకులు ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకుని నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేయాలని కోరుతున్నామని అన్నారు.

### రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో

## కృష్ణాచారి కుటుంబానికి ఘన నివాళులు

మడకశిర టౌన్ మార్చి 31 ప్రభాతవార్త

కృష్ణచారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మరోసారి, పట్టణంలో శనివారం జరిగిన తీవ్ర విషాదం ఒకే కుటుం బానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మరణించడం బాధాకరమని రాష్ట్ర విశ్వ బ్రహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణ చారి తెలిపారు. స్థానిక పట్టణంలోని గాంధీ బజార్లో ఉన్న కృష్ణ చారి నివాసం వద్ద సోమవారం మృతుడు కృష్ణ చారి సోదరులను కలిసి ఈ విషాదానికి గల కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతులు కృష్ణాచారి, సరళ, సంతోష్ భువనేష్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణాచారి మాట్లాడుతూ:రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, వారికి తోడ్పాటును అందిస్తోందన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ లకు కూడా కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి వారు సూచించారు. బ్రాహ్మణ కులంలో కూడా చాలామంది పేదవారు ఉన్నారని వారిని గుర్తించి వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పరిరక్షణ సమితి అధ్యక్షులు పూలకుంట అరుణాచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి డంకాచారి అగళి జడ్పీటీసీ ఉమేష్, సెక్రెటరీ నాగభూషణ చారి, తాలూకా బీసీ సెల్ సెక్రటరీ శివన్న, మాజీ జడ్పీటీసీ రమేష్ జనరల్ సీక్రెటరీ, తేజ,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు

### క్షమాగుణానికి ప్రతీక రంజాన్....




విలేకరులతో మాట్లాడుతున్న ముస్లిం మత పెద్దలు

సోమందేపల్లి మార్చి 31 ప్రభాతవార్త

ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల ఉపవాసాల తర్వాత సోమవారం భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ఈద్గా మైదానంలో దువా చదివారు. మనం చేసిన తప్పు ఒప్పులను క్షమించే పండుగే రంజాన్ అన్నారు జామీయా మసీదు ముతువల్లి మహమ్మద్.సోమవారం సోమందేపల్లిలో రంజాన్ ను పురస్కరించుకుని ఈదుల్ ఫితర్ నమాజ్ చదివారు ముస్లిం సోదరులు,ఈ సందర్భంగా మహమ్మద్ మీడియాతో మాట్లాడుతు మానవుడు ఎన్నో తప్పులు చేసి ఉంటాడని,ఆ పాపాలను ఒప్పు చేసుకోవడానికి అల్లాహ్ ఇచ్చిన గొప్ప పండుగ రంజాన్ అని,ఈ పండుగలో ఒక రూపాయి దానం చేస్తే 70 రూపాయల పుణ్యం లభిస్తుందని,ప్రేమ ఆప్యాయత అనురాగాలకు ప్రతీకే రంజాన్ అన్నారు. దుబాయ్, మక్కా ముస్లింల తరహాలో చిన్నారులు సందడి చేశారు. పవిత్ర రంజాన్ మాసంను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నారులు ఒకరినొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పెద్దలు వృద్దులు ఆలింగనం చేసుకున్నారు. సందర్భంగా వేలాది మంది ముస్లింలు భాయి భాయి అంటూ ఐక్యతను చాటుకున్నారు.

## విజేతకు ట్రోఫీని బహుకరిస్తున్న గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు



విజేత జట్టుకు ట్రోఫీని బహుకరిస్తున్న గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు

అగళి మార్చ్ 31 ప్రభాతవార్త

అగళి ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో విజేత రావుడి జట్టుకు ట్రోఫీని మడకశిర గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు బహుకరించారు విజేత జట్టుకు మొదటి బహుమతిగా 30 వేల నగదును అందజేశారు అవార్డును రివార్డును విజేత జట్టుకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని సోదర భావాన్ని స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు

## భక్తి శ్రద్ధల నడుమ రంజాన్ వేడుకలు



ఈద్గా మైదానంలో మోలానా బోదనలు వింటున్న ముస్లింలు

బత్తలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం నెలవంక కనిపించిన మరుసటి రోజైన సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వెంకటగారిపల్లి, మాల్యవంతం, ం. చెర్లోపల్లి, రామాపురం, అనంతసాగరం, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, ముషూరు, పోట్లమర్రి, గంటా పురం. డి. చెర్లోపల్లి, ఓబుళాపురం తదితర గ్రామాలకు చెందిన ముస్లిం సోద రులు బత్తలపల్లిలోని మదీనా, జామీయా, నూర్హానీ మసీదుల్లో నమాజ్ చేసుకుని ఈద్గా మైదానంకు ర్యాలీగా చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మోలానా ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ చదివి బోధనలను వినిపించారు. ముస్లిం సోదరులకు హిందు వులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ప్రార్థనలు అనంతరం బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో ఈద్గాకు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మదీనా, జామీయా. నూర్హానియా మసీదులకు చెందిన ముతవల్లి సులేమాన్, మత పెద్దలు కరీంసాజ్ ఎల్ఎస్ సుబహాన్, మాబాషా, కాశీంసాబ్, సత్తార్, జిలాని, జిక్రియా, టైలర్ బాబా, పోస్టు బాబు, షాషా, మర్పుల్, బావాజాన్, టైలర్ రియాజ్, గపూర్, ముస్తఫా, రియాజ్ అలీ మోలా, అబ్దుల్ రజాక్, తంతుల రఫీ. సిలార్బాజ్, ఎన్ఎస్ మాబాషా, కొలిమి బావా, నడిమింటి హాసన్ ట్స్, ఉస్మాన్, ముస్తఫా, దాదావలి, నూరుల్లా, మున్నా, ముత్తుంసాజ్, మహమ్మద్వలి అలీమోలా, టైలర్ రఫీ, షేక్షావలి. ఆన్దర్ బాషా, ముస్తఫా, కాశీంచలి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## సికెపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



ఈద్గా మైదానంలో, ప్రార్థన చేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, మార్చి 31 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన చెన్నె కొత్తపల్లి,లోని, జామియా మసీద్ యందు, సోమవారం ముస్లిం సోదరులు, ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా,ముస్లిం సోదరులు,నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం నెలవంక కనిపించిన మరుసటి రోజున రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు, చెన్నేకొత్తపల్లి లోని జామీయా, మసీదు, మహమ్మదీయ మసీద్, ముబషీర మసీదులలో, నమాజ్ చేసుకుని, అక్కడనుండి, ఈద్గా మైదానంకు ర్యాలీగా వెళ్లారు, అక్కడ, మత పెద్దలు, మోలానా ముస్లింల పవిత్ర గ్రంథమైన కురాన్ ను చదివి బోధన చేశారు, అనంతరం,ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, ఈ సందర్భంగా, రంజాన్ పర్వదినం న ప్రతి ముస్లిం సోదరులు తనకంటే ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు ఎంతో కొంత దానం చేసి పవిత్రతను చాటుకోవాలని వివరించారు, రంజాన్ పండుగ సందర్భంగా హిందువులు ముస్లింలు, ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ నాడు...సమాజ శ్రేయస్సు కోసం ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

గోరంట్ల, మార్చి 31 ప్రభాతవార్త

కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం సోమవారం ముస్లిం మైనా ర్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో వున్న పాత ఈద్గా, నూతన ఈద్గా మైదానాల్లో ఈద్గా కమిటీలు, ముస్లిం మైనార్టీ కమిటీలు ప్రత్యేక ప్రార్థనలకు అవసరమైన ఏర్పాట్లను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆయా మసీదులకు చేరుకొని ర్యాలీగా ఈద్గా మైదానాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం మత గురువు ఖురాన్‌లోని ఆధ్యాత్మికతను బోధించారు, సర్వ మానవ జాతికి మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, పాడి పంటలతో వుండాలని శిరస్సు వంచి అల్లాహ్‌ను ప్రార్థించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మండలంలోని మల్లాపల్లి, బూధిలి, పాలసముద్రం, వానవోలు, పులేరు గ్రామాల్లోని ఈద్గా మైదానాల్లో ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సిఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు

## అన్నను మెట్లపై నుండి తోసిన తమ్ముడు

### -తలకు బలమైన గాయాలు -అన్న అక్కడికక్కడే మృతి



మృతి చెందిన విఆర్ఏ రామాంజనేయులు

లేపాక్షి, మార్చి 31 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో ఆదివారం రాత్రి అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణ చివరికి అన్న మృతికి కారణమైంది. ఎస్ఐ నరేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లేపాక్షి మండల రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఏగా పనిచేస్తున్న రామాంజనేయులు (45) అతని తమ్ముడు అశ్వర్థ ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో రామాంజనేయులు భార్య ముత్యాలమ్మ దేవత ఊరేగింపుకు బయటకు వెళ్ళింది. ఆ సమయంలో ఇద్దరి మధ్య జరిగిన చిన్న పోట్లాటతో ఇద్దరూ తిట్టుకోవడంతో పాటు కొట్టుకున్నారు.

ఈ సందర్భంలో అన్న రామాంజనేయులును తమ్ముడు అశ్వర్థ మెట్లపై నుండి కిందకు తోశాడు. దీంతో రామాంజనేయులు తలకు బలమైన గాయాలు కావడంతో వెంటనే చుట్టుపక్కల వారు రామాంజనేయులును హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్ల నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

## ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న శ్రీరామ్

ధర్మవరం రూరల్ మార్చి 31 ప్రభాతవార్త

రంజాన్ పండగ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో ధర్మవరం నియోజవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. సోమవారం ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న శ్రీరామ్ ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత పెద్దల సందేశాన్ని ఆయన విన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్టలతో గడిపారన్నారు. నెల రోజులు ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇది అన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తోందని శ్రీరామ్ తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

పుట్టపర్తి టౌన్, మార్చి 31, ప్రభాతవార్త

నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు అనంతరం సోమవారం పుట్టపర్తి పట్టణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పవిత్ర వేడుకల్లో ముస్లింలు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకే మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఈద్గా దగ్గరకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారి పవిత్ర గ్రంథమైన ఖురాన్ చదివి బోధనను మోలానా ముస్లింలకు వివరించారు. ఒకరికి ఒకరు ఈద్ ముబారక్, చెప్పుకున్నారు. పండుగ సందర్భంగా పలువురికి దానధర్మాలు చేశారు. హిందూ ముస్లింలు ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనలో పట్టణ ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల నడుమ రంజాన్ వేడుకలు



ఈద్గా మైదానంలో ప్రార్థనలు చే స్తున్న ముస్లీం సోదరులు

అనంతపురం రూరల్, మార్చి 31 ప్రభాతవార్త

భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లిం సోదరులు అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఉపవాస దీక్షల అనంతరం నెలరోజుల నెలవంక కనిపించిన మరుసటి రోజైన సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంత రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు మసీద్లో నమాజ్ చేసుకుని ఈద్గా మైదానంకు ర్యాలీగా చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేసి రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ సందర్భంగా కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈద్ గా కు వెళ్లి ప్రార్థనలు నిర్వహించి, అనంతరం పలువురు పేద ప్రజలకు ధన దానం చేశారు. ఈ సందర్భంగా మోలానా ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ చదివి బోధనలను వినిపించారు. ఈదుల్ఫితర్ అంటే దానం చేయురోజు అని, ఈ పర్వదినంన ప్రతి ముస్లిం సోదరులు తనకంటే ఆర్థిక స్థితి తక్కువ గల ముస్లింలకు ఎంతో కొంత దానం చేసి పవిత్రతను చాటుకోవాలని వివరించారు. ఇదే విషయాన్ని అల్లా, మతగురువు మహమ్మద్ ప్రవక్తలు బోధించారని, వారి బోధనల ప్రకారం ప్రతి ఒక్కరూ దానం చేసి పేదవారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రార్ధనల అనంతరం వారి ఆచారం ప్రకారం పేదలకు ఆర్ధిక సహాయం చేశారు. ముస్లిం సోదరులకు హిందువులు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈద్గా ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింస్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## శ్రీపతి మృతదేహానికి నివాళులర్పించిన సర్పంచ్ మూలి లోకనాథ్ రెడ్డి



శ్రీపతి మృత దేహానికి నివాళులర్పిస్తున్న మూలి లోకనాథ్ రెడ్డి

అనంతపురం రూరల్ మార్చి 31 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కామారు పల్లి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీపతి సోమవారం మధ్యాహ్నం గుండె పోటుతో మృతి చెందడంతో ఆయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మూలి లోకనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రి నాగులు భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీపతి తనకోసం కాకుండా పదిమందికి సాయం చేయాలనే ఉద్దేశంతో, ఒక మంచి మనసుతో ముందుకు వచ్చి రాష్ట్రంలో ఉన్న వెల్ఫేర్ మిత్రులందరికీ ఒక దిక్సూచిగా నిలబడి, రాష్ట్రంలో సంక్షేమ విద్యా సహాయాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి శ్రీపతి చేసిన కృషి వెలకట్టలేనిది, అలాగే రాష్ట్రంలో వెల్ఫేర్ మిత్రులందరిని ఒకే తాటిపై తీసుకువచ్చి వెల్ఫేర్లకు మంచి భవిష్యత్తు ఉండాలని ఉద్దేశంతో ప్రమోషన్ ఛానల్ కోసం కృషిచేసిన సోదర సమానులైన ..శ్రీపతి మాసినేని గుండెపోటుతో కొద్దిసేపటి క్రితం మరణించడం చాలా బాధాకరమైన విషయం శ్రీపతి మాసినేని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూమన్నారు.

# పాపిరెడ్డిపల్లిలో పోలీస్ పికెట్

## - మృతుడు లింగమయ్యకు మంత్రి సవిత, ఎంపి పార్థసారధి నివాళులు
## - ఇరు పార్టీల వారు రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దు

రామగిరి, మార్చి 31 ప్రభాతవార్త
మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన సంఘటనలో మృతి చెందిన లింగమయ్య మృతదేహానికి పలువురు ఘన నివాళులు అర్పించారు. సోమవారం లింగమయ్య భౌతికకాయాన్ని అనంతపురం నుంచి స్వగ్రామమైన పాపిరెడ్డిపల్లికి తీసుకువస్తుండగా ఎన్ఎస్ గేటు సమీపంలో అంబులెన్స్‌ను ఆపి చేనేత, జౌళిశాఖ మంత్రి సవిత అక్కడే మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. హిందూపురం ఎంపి బికె.పార్థసారధి కూడా అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి లింగమయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లింగమయ్య మృతదేహానికి పాపిరెడ్డిపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ రత్న ఆధ్వ ర్యం లో ధర్మవరం డిఎస్పీ హేమంత్‌కుమార్ పోలీసుబందోబస్తు నిర్వహించారు.


లింగమయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి సవిత


లింగమయ్య మృతదేహాన్ని సందర్శిస్తున్న ఎంపి.పార్థసారది


పాపిరెడ్డిపల్లిలో పోలీసు బందోబస్తుపై సమీక్షిస్తున్న ఎస్పీ రత్న

ఉదయం నుంచే పోలీసులు గ్రామంలోకి ఎవరిని రానివ్వకుండా పికెట్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఎస్పీ రత్న పాపిరె డ్డిపల్లిలో పోలీసు బందోబస్తుపై సమీక్ష నిర్వహించారు. మండలంలో ఎలాం టి గొడవలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. మండలంలోని గ్రామాలలో పరిస్థితులు ఎస్పీ సమీక్షిస్తూ భద్రతా ఏర్పాట్లపై ఆదేశాలు ఇచ్చారు. అనంతరం అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. మృతుని కుటుంబ సభ్యులను కూడా కలిసి భరోసా కల్పిస్తూ ఈ కేసును నిష్పక్షపా తంగా విచారణ చేపడుతామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడం తోపాటు పోలీసులు పికెట్‌ను కొనసాగిస్తున్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా మండలంలో పింఛన్ల పంపిణీ

## మండలంలో పశు నీటి తొట్టెల నిర్మాణ పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి

నల్లమాడ మార్చి31 ప్రభాతవార్త,
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లమాడ మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువులకు దాహార్తి తీర్చేందుకు ప్రతి పంచాయతీలో చేపట్టిన నీటి తొట్టె నిర్మాణా పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులు ప్రారంభిస్తారు. మండలంలోని ఎర్ర వంక పల్లి లో ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారు. అక్కడి నుంచి రెడ్డిపల్లి లో ఉదయం 9.30 గంటలకు, నల్లసింగయ్య గారి పల్లి లో 10 గంటలకు , ఎద్దుల వారి పల్లి తండాలో 10 30 గంటలకు, దొన్నికోటలో 11 గంటలకు , పులగంపల్లి పంచాయతీలో మధ్యాహ్నం 12 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు నీటి తొట్టెల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అక్క డినుండి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత గ్రామమైన ఓరువాయి పంచాయతీలో జరిగే ఎల్లమ్మ జాతరకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరు కానున్నారు. ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతి నిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పీ ఆర్వో సంతోష్ రెడ్డి కోరారు.


ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# అనంతపురం యువకుడు బిసాతి భరత్‌ను అభినందించిన భారతదేశపు 14వ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

అనంతపురం న్యూటౌన్, మార్చి 31 ప్రభాతవార్త
అనంతపురం జిల్లాకు చెందిన బిసాతి భరత్‌ను భారతదేశపు 14వ రాష్ట్రపతి, జమిలి ఎన్నికల కమిటీ చైర్మన్ రామ్‌నాథ్‌కోవింద్‌ని డిల్లీలోని తన యొక్క అధికారిక నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది. అలాగే గత 12 సంవత్సరాలుగా బిసాతి భరత్ చేసిన సామాజికి సేవలను అడిగి తెలుసుకున్నారు.
ఇందులో భాగంగా గత 12 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు జాతీయ సేవా పథకం వాలంటీర్ నుంచి నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారిగా, ప్రగతిపథం యూత్ అసోసియేషన్ వ్యవ స్థాపకుడిగా ఎంతో మంది యువతకు వ్యక్తిత్వ వికాసం, గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే డిజిటల్ ఇండియా, మై గవర్న మెంట్, వంటి ఎన్నో రకాల కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయా లను మరూముల గ్రామాలలో యువతకు, ప్రజలకు చేసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. బిసాతిభరత్ నిర్వహించిన యూత్ పార్లమెంట్, పర్యావ రణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, జాతీయ యువజన పాలసీ 2021 రూపకల్పన, కేంద్ర ప్రభుత్వ పథకాలుపై అవగాహన కార్యక్రమాలు, వికసిత భారత సంకల్పయాత్ర, మేరీ మట్టి-మేర దేశ, సంకల్ప సిద్ధి, కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, నాయకత్వ లక్షణాలు, లైఫ్ స్కిల్స్ కార్యక్రమాలు గురించి తెలుసుకొని ప్రత్యేక అ భినందనలు తెలియజేశారు. అ లాగే బిసాతి భరత్ ఆధ్వర్య ంలో జమిలి ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయ కులను కలిసి జమిలి ఎన్నికలకి మద్దతుగా సంతకాల సేకరణ చేసినందుకు శుభాకా ంక్షలు తెలి యజేశారు. అలాగే రాష్ట్రపతి అవార్డు, జాతీయ యువ అవార్డు, మైగవ్ అవార్డు, ప్రిన్సెస్ దయానా అవార్డు, ఐక్యరాజ్య సమితి అవార్డు అందుకున్న సందర్భంగా అభినందించారు. అలాగే ఇలాంటి ఎన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇం కా ఉన్నత పదవులు స్వీకరించి వికసిత భారత దేశం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జాతీయ యువ అవార్డు గ్రహీత శివకుమార్, విశాలాక్షి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిలయ అగర్వాల్ పాల్గొన్నారు.


బిసాటి భరత్‌ను భారతదేశపు 14వ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

# టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం..అర్బన్ టీడీపీ నాయకులు

## - అనంతలో ఘనంగా రంజాన్ పండుగ.. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
## - ఈద్గాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు
## - ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

అనంతపురం అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. నగరంలో సోమవారం రంజాన్ పండుగల జరిగింది. ముస్లిం సోదరీ సోదరీమణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకా ంక్షలు తెలియజేశారు. నగరంలోని డ్రైవర్స్ కాలనీలోని ఈద్గాతో పాటు పలు చోట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారం, యువ నాయకుడు సుందర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్‌తో పాటు ఇతర అర్బన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమ శిక్షణ, దాతృ త్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ.. దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారని వారిపై అల్లా దయ, కృప ఉండాలని ఆకాంక్షిం చారు. అర్బన్ నియోజవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నా రన్నారు. కూటమి ప్రభు త్వం వచ్చాక వారి కోసం గతంలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్ కేటాయిం చారన్నారు. త్వరలోనే వారు ఆశించిన విధంగా అన్ని పథకాలు అమలవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, రాయలసీమ వలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండ పునాటి రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ముస్తాక్, జోగి రాజేంద్ర, మైనార్టీ నాయకులు ఇషాక్, మణికంఠబాబు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, నూర్ మహమ్మద్, చెక్క నాగేంద్ర, టిడిపి నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# మొక్కలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:
పట్టణంలోని అక్కమ్మ జాతర సందర్భంగా చారిటబుల్ ట్రస్టు మరియు ప్రాణదాత ట్రస్టు ఆధ్వర్యంలో వేలాది మొక్కలు పండ్లు, నీడనిచ్చే మొక్కలను స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచి, చెట్లను కాపాడుకోవాలని ప్రోత్సహించడాని కోసం లయన్ కంబాల తిమ్మారెడ్డి, ఎలుగు సురేష్‌కుమార్, పాటిల్ ఉదయ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందని ప్రశంసించారు. ఈ అవకాశాన్ని అక్కమ్మ భక్తాదులు, ప్రజలు, రైతులు మరియు పర్యావరణ ప్రేమికులు సద్వినియోగం చేసుకొని మొక్కలను తీసుకుని వెళ్లి వాటిని పెంచి, పోషించి సంరక్షించి పర్యావరణం కాపాడడానికి మీ వంతు కృషి చేయాలని సూచించారు. నిర్వాహకులు గత రెండు సంవత్సరాలుగా వేలాది మొక్కలు పంపిణీ చేస్తూ పర్యావరణాన్ని కాపాడంలో తమ వంతు ప్రయత్నాలు చేయడం అబినందనీయమని, పలువురు పర్యావరణ ప్రేమికులు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమ ంలో వివిధ పార్టీల నాయకులు, సామాజిక సేవకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

# భక్తి శ్రద్ధలతో రంజాన్

## - ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట




మద పెద్దలతో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి,
మార్చి 31 ప్రభాతవార్త
30 రోజులపాటు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో ఆచరించిన ఉపవాస దీక్షలు ఆదివారం సాయంత్రం నెలవ ంక దర్శనంతో ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం పట్టణంలోని ఈద్గాలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొని, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, మౌలీలు, విశ్వశాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే రాష్ట్రం, జిల్లాలో సుఖశాంతులు నెలకొనాలని, సకాలంలో వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని, తాగునీటి సమస తీరాలని, దైవ సన్నిధిలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా మైదానంలో ఖాజీ సాబ్ పవిత్ర రంజాన్ సందేశాన్ని వివరించారు. ముఖ్యంగా దైవాజ్ఞసారం, ప్రవక్త మహ్మద్ దివ్య సందేశారు. పవిత్ర ఖురాన్ ప్రబోధనలు, ఆదీశుల ఆచరణలు పాటిస్తూ, దైవ భీతితో సన్మార్గం వైపు తమ జీవితాలను పునీతం చేసుకోవాలని ఉద్బావించారు. సేవా నిరతి మాన వత్వమని నైతిక విలువలతో కూడిన సేవా తత్పరతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పవిత్ర రంజాన్ మాసం ద్వారా తెలియవచ్చునని పేర్కొన్నారు. వేలాది మంది ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నమాజు ర్వఆర్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ప్రేమ పూర్వకంగా ఆలింగనం చేసుకు ంటూ ఈద్‌ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లి ంలు ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దాతృత్వం..దార్మిక..చింతనల కలయికే రంజాన్ : ఎమ్మెల్యే కందికుంట :** క్రమశిక్షణ.. దాతృత్వం.. దార్మిక చింతనాల కలయికే రంజాన్ పర్వదినమని ఎ మ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం ఈదుల్ ఫితర్ ముగిసిన శుభవేళ సోమవారం పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ అల్లాహ్ దీవెనలు, సమస్త మానవులకు సకల శుభాలు కలగాలన్నారు. పవిత్ర ఖురాన్ బోధనలు, యుగ యుగాలుగా మానవులను ప్రభావితం చేస్తున్నారని, రంజాన్ మాస పవిత్రతో ప్రతి వ్యక్తి మానసిక పరివర్తన చెందిన ప్రేమ మూర్తిగా మారుతారన్నారు. రంజాన్ మాసమంతా ఆధ్యాత్మిక ఆరాధనతో అనుబంధం మరింత బలపడిందని అన్నారు. క్రమశిక్షణను అనుసరిస్తూ శాంతి సౌభ్రాతృత్వాన్ని లోకానికి చాటడంలో రంజాన్ పండుగ ప్రత్యేకంగా నిలు స్తుందని ఐక్యమత్యంగా నిలవడం, క్రమశిక్షణ కలిగి ఉండటం, పేపద లకు తోడ్పాటు ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమన్నారు. ప్రార్థన కార్యక్ర మాల్లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ పాలవల పవన్ కుమార్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,కౌన్సి లర్లు ఆల్ఫా ముస్తఫా, మహబూబ్ బాషా, టిడిపి నాయకులు బావుద్దీన్, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లెక్చరర్ చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

అనంతపురం, మార్చి 31 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం న్యూటౌన్ జూనియర్ కళాశాలలో గణిత లెక్చరర్‌గా పని చేసే చంద్రశేఖర్‌రెడ్డి శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్జెడి చంద్రశేఖర్, డివిఇఓ రమణనాయక్, కాలే జీ ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్ శంకర య్య, ప్రశాంతి, అధ్యాపకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అట్టహా సంగా జరిగిన లెక్చరర్ చంద్రశేఖర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, పూర్వపు విద్యార్థులు హాజరై ఘనంగా శాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. లెక్చరర్ చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా వారిలో చిరునవ్వును చూస్తూనే మంచి విద్యను అందించేవారని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభా పాటవాలు పెంచే విషయంలో చంద్రశేఖర్‌రెడ్డి కృషి అభినందనీయ మన్నారు. పదవీ విరమణ తర్వాత మంచి జీవనం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన లెక్చరర్‌చంద్రవేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో కష్టపడి పైకి వచ్చానని ఒక అధ్యాపకునిగా మంచి విద్యార్థులను తయారు చేయడంలో తమవంతు కృషి చేశానని నా అభ్యున్నతికి శ్రీమతి రమాదేవి, ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఎంతో తోడ్పడ్డారని వెల్లడించారు. అమెరికా నుంచి ఫోన్ ద్వారా చంద్రశేఖర్‌రెడ్డి, కుమార్తె, కుమారులు కూడా పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతూ.. చంద్రశేఖర్‌రెడ్డి ఒక తండ్రిగా, గురువుగా, మా కుటుంబం అభ్యున్నతికి చేసిన సేవలు వెలకట్టలేనివని అభిప్రాయ పడ్డారు.



లెక్చరర్ చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న కొత్త ఊరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం, అభిమానుల దృశ్యాలు

# పండుగ రోజుల్లోనూ విధులకు రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు...!

## ఆ రెండు రోజుల్లో 145 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్
## రెవెన్యూ ఫీజు రూ.50,10,481లు వసూళ్లు




విధులకు హాజరైన అనంతపురం డీఆర్ జి.భార్గవ్, అర్బన్, రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 31 ప్రభాతవార్త
ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు పండుగ రోజుల్లో తమ కుటుంబ సభ్యలతో కలిసి ఆనందగా గడిపారు. కానీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఉద్యోగులు మాత్రం విధులకు హాజరైయ్యారు. ఉమ్మడి జిల్లాలో 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి.
ఉమ్మడి జిల్లాకు ప్రభుత్వం ఆర్థిక సంవత్సరం లో ఇచ్చిన రెవెన్యూ వసూళ్ల లక్ష్యానికి చేరుకోకపోవడంతో మార్చి 30వ తేదీ ఉగాది పండుగ రోజు, మార్చి 31వ తేదీ రంజాన్ పండుగ రెండు రోజు ల్లోనూ కార్యాలయాలు పనిచేయాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉగాది పండుగ రోజు, రం జాన్ పండుగ రోజు డీఐజీ కార్యాలయం, జిల్లా రిజిస్టర్ కార్యాలయాలతో పాటు 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు విధులకు హాజరైయ్యారు.

**ఆ రెండు రోజుల్లో 145 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ :**
ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్చి 30వ తేదీ (ఉగాది పండుగ), 31 తేదీ (రంజాన్ పండుగ) రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 145 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశామని, రెవెన్యూ ఫీజు రూ.50,10,481లు వసూళ్ల చేశామని డీఐజీ పి.విజయలక్ష్మి తెలిపారు.

# అక్కమాంబ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:
అత్యంత ప్రాసత్యం కలిగిన కళ్యాణదుర్గం ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం శ్రీ అక్కమాంబ అమ్మవారి జాతర సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ అక్కమాహాదేవి, పరమేశ్వరుడికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, వారి సోదరుడు అమిలినేని ఎర్రిస్వామిలు పట్టు వస్త్రాలను అందించారు. పట్టు వస్త్రాలతో వచ్చిన ఎమ్మెల్యేకి ఆలయ కమిటి సభ్యులు, ఆలయ పూజారులు ఘన స్వాగతం ఫలికి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద ఎస్సార్సీ సంస్థ వారు జాతర కోసం వచ్చే భక్తుల కోసం ఏర్పా టు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంబి ంచారు. దుర్గం రక్తదాతలు ఏర్పాటు చేసిన ఉచిత మొక్కల పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో శుభిక్షంగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో అన్ని రంగాల్లోను అభివృద్ధి బాటలో నడవాలని, నూతనంగా ఎన్నిక కాబడిన కమిటి కూడా ఆలయ అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# ఆదుకోవాలంటూ అంబూజా ఎదుట ఆందోళన

## : కర్మాగార ప్రమాదంలో మృతిచెందిన ఉద్యోగి బంధువుల నిరసన - మృతుని కుటుంబానికి పరిహారంపై స్పష్టత ఇవ్వాలంటూ ఆగ్రహం - అంబూజా సిమెంట్స్‌లో 2.30 గంటల పాటు ఉద్రిక్తత


అంబూజా సిమెంట్స్ వద్దకు తరలి పోతున్న బంధువులు, గ్రామస్థులు


అంబులెన్స్‌లో నుంచి పోలీసులను దించేస్తున్న గ్రామస్థులు


నిట్టూరులో పోలీసుల బందోబస్తు


తమ ఆవేదనను అడ్డుకోవద్దంటూ సీఐని వేడుకుంటున్న బంధువులు


అంబులెన్స్ కదలకుండా తాళాలు లాగేసుకుంటున్న సీఐ ఈరన్న


వాహన తాళాలివ్వాలంటూ సీఐ కి చేతులెత్తి మొక్కుతున్న బంధువులు


పోలీసులతో వాదిస్తున్న భార్య అనూష


కర్మాగారం ద్వారం వద్ద బంధువుల ఆందోళన

యాడికి(తాడిపత్రి), మార్చి 31, ప్రభాతవార్తః గతేడాది డిసెంబర్ 18న యాడికి మండలం బోయరెడ్డిపల్లి అంబూజా(అదానీ) సిమెంట్స్‌కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 3 నెలలకు పైగా బెంగళూరులో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన నిట్టూరుకు చెందిన షణ్ముఖరెడ్డి(35) కుటుంబాన్ని ఆదుకోవాలంటూ అతని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, కార్మికులు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. విధులకు ఆదేశిం చిన అధికారుల నిర్లక్ష్యంతోనే కర్మాగార ఉద్యోగిగా ఉన్న షణ్ముఖరెడ్డి ప్రమాదానికి గురై మరణించాడని, అతని కుటుంబాన్ని ఆదుకోవాలంటూ మరణవార్త తెలిసిన వెంటనే ఆదివారం కర్మాగారం వద్దకు వచ్చి అడిగితే సమాధానమే కరవైందని, దీంతో ఆందోళనకు దిగాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు, బంధువులు వాపోయారు. మొదట బెంగళూరు నుంచి నేరుగా నిట్టూరుకు మృతదేహాన్ని తరలించి అంత్యక్రియలు పూర్తి చేయాలని పోలీసులు భావించారు. అందులో భాగంగానే అంబులెన్స్‌లో మృతదేహాన్ని పోలీసు బందోబస్తుతో తీసుకొని రావడం, నిట్టూరులో ఎస్సై వెంకటరమణ, ఏఎస్సై వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేంట్టారు. అయితే మృతదేహమున్న అంబులెన్స్‌ను కర్మాగారం వద్దకే తరలించుకుపోయి నిరసన తెలుపుదామంటూ,అందులోని పోలీసులను దించి వేసి గ్రామస్థులు, బంధువులు పెద్దఎత్తున తరలివెళ్లారు. అంబులెన్స్‌తో బంధువులు బోయరెడ్డి పల్లి చేరుకోగానే యాడికి సీఐ ఈరన్న వీరిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. బంధువుల్లోని పలువురు యువకులు తీవ్రంగా ప్రతిఘటించి వాహనాన్ని ముందుకు తీసుకొనిపోయారు. ఇంతలో సీఐ వెళ్లి అంబులెన్స్ తాళాలు లాగేసు కొని వాహనం ముందుకు కదలకుండా అడ్డుపడ్డారు. దీంతో బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ సీఐ చేతులోంచి తాళాలు లాక్కొని వాహనాన్ని ముందుకు పంపారు. తిరిగి తన సిబ్బందితో సీఐ వచ్చి వాహనాన్ని ముందుకు కదలకుండా అడ్డుకున్నారు. కొందరు యువకులు చేతులెత్తి మొక్కుతూ తమ ఆవేదనను అడ్డుకోవద్దంటూ సీఐని వేడుకున్నారు. దీంతో వాహనాన్ని కర్మాగారం ప్రధాన ద్వారం వద్దకు తరలిం చి మహిళలు, కార్మికులు, గ్రామస్థులు నిరసనకు దిగారు. మృతుని కుటుం బానికి పరిహారం చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలంటూ ఆందోళన చేపట్టారు. కంపెనీ అధికారులతో సంప్రదించి బాధితుల తరపున న్యాయం జరిగేలా మాట్లాడతామని ఏసీఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి హామీని వ్వడంతో బాధి తులు శాంతించారు. మృతుని కుటుంబం తరపున భార్య అనూష, తల్లిదం డ్రులతో పాటు శ్రావణ్‌కుమార్, నారాయణరెడ్డి తదితరులను చర్చలకు పిలిచి మాట్లాడారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సాయంగా రూ.1 లక్ష అందజేసి, రూ. 60 లక్షలకు తక్కువ కాకుండా పరిహారంతో పాటు ఇప్పటికే ఇక్కడ ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న మృతుని సోదరుడు దేవేంద్రనాథ్‌రెడ్డిని శాశ్వత ఉద్యోగిగా పరిగణించేలా యాజమాన్యంతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని అంబూజా అధికారులు చెప్పినట్లు బాధితులు తెలిపారు. దీంతో షణ్ముఖరెడ్డి అంత్యక్రియలు నిట్టూరులో సజావుగా ముగిశాయి. కర్మాగార ఆవరణంలో 2.30 గంటల పాటు రేకెత్తిన ఉద్రిక్తవాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో సీఐలు ఈరన్న, రామసుబ్బయ్య, శివ గంగాధరరెడ్డి, ఎస్సైలు వెంకటరమణ, ఆంజనేయులు, నాగేంద్రప్రసాద్ తదితరులు బందోబస్తు నిర్వహించారు.